

పులిచింతల నీటినిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 44.0839 టీఎంసీలు. దిగువకు 2,200 క్యూసెక్కుల వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 1,016 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 885 క్యూసెక్కులు వదిలారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా గురువారం ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదు. ఎక్కడా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్


జేసీఎస్ గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల కో ఆర్డినేటర్‌గా కందుల

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జగనన్న సచివాలయ కన్వీనర్స్(జేసీఎస్), గృహ సారథుల గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల కో ఆర్డినేటర్‌గా కందుల రవీంద్రారెడ్డి నియమితులయ్యారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కందుల రవీంద్రరెడ్డిని కో ఆర్డినేటర్‌గా నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది.

నేడు యడ్లపాడులో శాస్త్రవేత్తల బృందం పర్యటన

యడ్లపాడు: మిరప పంటలకు సోకే వివిధ రకాల తెగుళ్ల పరిశోధనలో భాగంగా ఉద్యాన శాస్త్రవేత్తల బృందం మండలంలో శుక్రవారం పర్యటించనుంది. ఈ పర్యటనలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, బెంగళూరుకు చెందిన శాస్త్రవేత్తలు పాల్గొననున్నారు. స్థానిక ఉప్పవాగు, నక్కవాగు మధ్యలో 16వ నంబర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న మిరప తోటలను ఉదయం 10 గంటలకు శాస్త్రవేత్తల బృందం సందర్శించనుంది. మిరప పంటకు ఆశిస్తున్న నల్లతామర, బొబ్బర(వైరస్)తోపాటు ఇతర తెగుళ్లను పరిశీలించి, మిర్చి రైతుల సమస్యలను తెలుసుకుని సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్టు రైతు సంఘం యడ్లపాడు శాఖ నాయకులు కల్లూరి రామారావు, పోపూరి రామారావు, పీఆర్ విజ్ఞాన కేంద్రం బాధ్యులు నూతలపాటి కాళిదాసు తెలిపారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 578.50 అడుగుల వద్ద ఉంది. ఇది 279.6830 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,700, ఎడమ కాలువకు 8,629, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 8,526, ఎస్ఎల్‌బీసీకి 2,400, వరద కాలువకు 320 క్యూసెక్కులు వదిలారు. మొత్తం ఔట్‌ఫ్లోగా 29,575 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి 16,269 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 851.60 అడుగుల వద్ద ఉంది. ఇది 93.3620 టీఎంసీలకు సమానం.

51,609 బస్తాల మిర్చి రాక

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 51,609 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 49,564 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.26,800 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.27,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.12,500 నుంచి రూ.23,000 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.11,000 నుంచి రూ.21,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,500 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 15,360 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

రెడ్ రైస్.. వెరీ నైస్!

బాపట్ల వ్యవసాయ కళాశాల అన్నదాతకు అండగా నిలుస్తోంది. ఇప్పటికే బీపీటీ వంటి మేలు రకం వరి వంగడాలు తయారు చేసిన కళాశాల, తాజాగా రెడ్ రైస్ వంగడాన్ని సృష్టించి రైతుకు తోడ్పాటు అందించడంలో మరో అడుగు ముందుకేసింది. గతంలో రూపొందించిన బ్లాక్ రైస్ విజయవంతమవడంతో అదే స్ఫూర్తితో మరింత మెరుగైన రెడ్ రైస్ వంగడాన్ని రూపొందించి రైతులకు కానుకగా అందిస్తోంది. పూర్తి ఆరోగ్యకరమైన ఈ వంగడం అధిక దిగుబడితో పాటు ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తుంది. బ్లాక్ రైస్ (బీపీటీ-2841) సత్ఫలితాలను ఇస్తుండగా రెడ్ రైస్- 2858 రకాన్ని తొలిసారిగా పొలంబడి సాగుకు సిద్ధం చేసినట్లు బాపట్ల వరి పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణవేణి తెలిపారు.



రెడ్ రైస్ సాగు క్షేత్రాన్ని పరిశీలిస్తున్న బాపట్ల వరిపరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు కృష్ణవేణి



బాపట్ల: బాపట్ల వరి పరిశోధన సంస్థ రెడ్ రైస్‌ను బీపీటీ 2858తో ముందుకు తీసుకువచ్చింది. బాపట్లలోని గులాం హుస్సేన్ తోట పరిధిలోని లేళ్ల వెంకటప్పయ్య భూమిలో మినీకిట్ల ద్వారా అర ఎకరంలో బీపీటీ 2858 రకం సాగు చేయగా పంట ఆశాజనకంగా ఉంది. ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కాండం గట్టిదనంతో పాటు కంకి కూడా బాగా ఉండటంతో దిగుబడి బాగుంటుందని భావిస్తున్నారు.

ధాన్యం సన్నగా ఉండి, 1000 గింజల బరువు సుమారు 14 నుంచి 14.5 గ్రాములు ఉంటుంది. రబీ, ఖరీఫ్ రెండు సీజన్లలో అన్ని రకాల భూముల్లో సాగు చేసుకోవచ్చు. ఎకరాకు 30 నుంచి 35 బస్తాల దిగుబడులు వస్తాయి. ఆర్గానిక్ సాగు కింద పండించుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ధాన్యాన్ని 2 శాతం పాలిష్ చేసుకుంటే సాధారణ బియ్యం ఉడికించినంత సమయంలో అన్నం సిద్ధమవుతుంది. సాగులో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నారు. దేశవాళీ నల్ల వంగడాలతో పోలిస్తే అధిక దిగుబడులు వస్తున్నాయి.

బీపీటీ 2841 వంగడానికి సిఫార్సు



బాపట్లలోని వ్యవసాయ వరి పరిశోధన స్థానం రైతులకు అద్భుతమైన వంగడాలను సిఫార్సు చేస్తోంది. దశాబ్దాల తరబడి ఈ కేంద్రం అందిస్తున్న వంగడాలు సత్ఫలితాలు సాధిస్తున్నాయి. ఇప్పటివరకు పది రకాల వంగడాలను భారతదేశానికి ఈ పరిశోధన కేంద్రం పరిచయం చేసింది. రైతులకు తాజాగా నల్లబియ్యం రకాన్ని సిఫార్సు చేసింది. బీపీటీ 2841 పేరుతో బ్లాక్ రైస్ వంగడాన్ని విడుదల చేసింది. బ్లాక్ రైస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అత్యధిక పోషకాలు అందించడమే కాకుండా, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఈ రకం బియ్యం మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో 290 నుంచి 330 రూపాయల వరకు నల్ల బియ్యాన్ని విక్రయిస్తున్నారు. అద్భుతమైన, ఆరోగ్యవంతమైన, చీడపీడలను తట్టుకునే సామర్థ్యం కలిగిన ఈ నల్లబియ్యం రకం పంట కాలం 130 రోజులు ఉంటుంది. ప్రస్తుతం ఈ బ్లాక్ రైస్ వంగడాన్ని మినీ కిట్ల ద్వారా రైతులకు అందజేస్తున్నారు. రాష్ట్రంలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలు మినహాయించి మిగిలిన పది జిల్లాల్లో ఈ బ్లాక్ రైస్ పండించడానికి అనువుగా ఉంటుంది. నల్ల బియ్యంలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్న ఉద్దేశంతో వాటికి ఆదరణ పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో నల్లధాన్యం సాగు క్రమంగా విస్తరిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాలతో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో సాగు చేశారు. ఇందులో ఆశించిన ఫలితాలు రావడంతో రైతుల నుంచి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది మరికొంత మందికి చిరుసంచుల్లో విత్తనాలు సరఫరా చేయడానికి పరిశోధన స్థానం ప్రణాళిక సిద్ధం చేసింది. దిగుబడులు ఆశాజనకంగా ఉండటం, తుఫాన్లను తట్టుకుని నిలబడటం, నల్ల ధాన్యంలో పోషక విలువలు ఉండటంతో సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

పైరు స్వభావం ఇలా..

బీపీటీ 2858 రకం వరి ధాన్యం నుంచి తీసే బియ్యం పైపొర ఎరుపు రంగులో ఉంటుంది. బియ్యానికి పైపొరలోని ఎరుపు రంగు ఆంథోసైనిన్ అనే పదార్థం వల్ల ఏర్పడుతుంది. సాధారణంగా మనం రోజూ ఆహారంగా తీసుకునే వరి రకాల పైపొరలో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ పరిమాణంలో ఉంటాయి. ఎరుపు బియ్యం పైపొరలో ఉండే ఆంథోసైనిన్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు సూపర్‌ఫుడ్ యాంటీఆక్సిడెంట్లతో సమానమైన పోషక విలువలను కలిగిఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను ఆహారంగా తీసుకున్నప్పుడు అవి శరీరంలో ఉత్పత్తి అయిన ఫ్రీరాడికల్స్‌ను సమతుల్యం చేయడం వల్ల పలు రకాల క్యాన్సర్లు, గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక రుగ్మతలను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. 130 నుంచి 140 రోజులు దీని పంటకాలం. హెక్టారుకు 6 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. పైరు సుమారు 110 సెంటీమీటర్ల ఎత్తు పెరుగుతుంది. దోమ, అగ్గి తెగులును తట్టుకుంటుంది.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేద్దాం

బాపట్ల జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్



బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రధానాచార్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

బాపట్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింతగా పెంచేందుకు కృషి చేద్దామని కలెక్టర్ కె.విజయకృష్ణన్ ఆదేశించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై సంబంధిత ప్రధానాచార్యులతో గురువారం తన చాంబర్లో ఆమె సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చక్కగా చదువుకునే ఆహ్లాదకర వాతావరణాన్ని గురుకుల పాఠశాలల్లో కల్పించాలని కలెక్టరు చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో డ్రాపౌట్లను నియంత్రించాలని ఆదేశించారు. బాపట్ల జిల్లా పరిధిలో రెండు బాలుర, ఆరు బాలికల గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయని చెప్పారు. అందులో 4,321 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు విద్యాబోధన అందించాలన్నారు. డ్రాపౌట్స్ కారణాలపై సర్వే నిర్వహించి నివేదిక పంపాలన్నారు. వివిధ పాఠశాలల్లో నెలకొన్న మురుగు నీరు, వంటగ్యాస్ సమస్యలను పరిష్కరించాలని ప్రధానాచార్యులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రణాళికలు రూపొందించాలని కలెక్టరు ఆదేశించారు. రేపల్లె, యద్దనపూడి, అద్దంకి పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మతుల కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తాగునీటి సమస్య రానివ్వరాదని ఆమె సూచించారు. నరసాయపాలెం పాఠశాలలో సౌర విద్యుత్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ శాంతివిశాల పాల్గొన్నారు.

స్పందన అర్జీల పరిష్కారానికి చర్యలు

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో స్పందన అర్జీలపై అధికారులతో ఆమె సమీక్షించారు. వేగంగా పరిష్కరించాలని సూచించారు.

సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికం

- ఇది ప్రజల ప్రభుత్వం
- ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి
- అట్టహాసంగా పింఛన్ల పంపిణీ వారోత్సవ సభ



వృద్ధాప్య పింఛన్‌ను అందజేస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, మేయర్ మనోహర్, కమిషనర్ కీర్తి

పాత గుంటూరు: కుల, మత, ప్రాంతం, రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించే మానవతా విలువలు కలిగిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ సర్కారు అని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. పార్టీ చొక్కా ధరిస్తేనో, ఇంటి మీద పార్టీ జెండా ఎగురవేస్తేనో, దళారులకు తాయిలాలు ఇస్తేనో పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఇప్పుడు లేదని పేర్కొన్నారు. గుంటూరు శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు, కొత్త పింఛన్ల పంపిణీ వారోత్సవ సభను గురువారం నిర్వహించారు. సభకు మేయర్ కావటి మనోహర్‌నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు షేక్ మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్‌రావు పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు చేపట్టిన 3,645 కిలోమీటర్ల పాదయాత్రలో అవ్వా, తాతలకు పింఛన్ రూ.3 వేలు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మూడేళ్లలో రూ.2,750 చేశారని వివరించారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా తెల్లవారుజామునే లబ్ధిదారుల చెంతకే పింఛన్ పంపిస్తున్నారని కొనియాడారు. సీఎం చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసి సహించలేని ప్రతిపక్షాలు చంద్రబాబు నేతృత్వంలో జట్టుగా కూడి ప్రభుత్వంపైనా, సీఎం పైనా బురద జల్లే యత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఎల్లో మీడియా, పచ్చ పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలు, పచ్చ మీడియా కుతంత్రాలను ప్రజలు గమనించాలన్నారు. ఎమ్మెల్యే షేక్ మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ గతంలో అబద్ధాలు చెప్పి ఓట్లు అడిగి అధికారంలోకి రాగానే ప్రజలను మరిచిపోయే ఎన్నో పార్టీలను చూశామని, కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అన్ని వర్గాలకు చేయూతనందిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ కోవిడ్ వల్ల రెండేళ్లు ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఏ పథకాన్నీ ఆపకుండా కొనసాగించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఎన్నో రాష్ట్రాలు పథకాలను నిలిపి వేశాయని చెప్పారు. కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్లో 8,300 కొత్త పింఛన్లు మంజూరు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, కమిషనర్ కీర్తి చేకూరి, డెప్యూటీ మేయర్ షేక్ సజిల, వైఎస్సార్ సీపీ మహిళా నేత షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు.

ఫోన్ పోతే దాని జాడ ఇట్టే పట్టేస్తాం

- వేరే ఫోన్‌తో వాట్సాప్ మెసేజ్ చేస్తే ఫిర్యాదు పత్రం
- బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్



'మీ మొబైల్ పోయిందా' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: 'ఫోన్ పోయిందా జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్‌కు హాయ్ అని మెసెజ్ చేస్తే చాలు మొబైల్ జాడను ఇట్టే పట్టేస్తాం' అని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఆయన 'మీ మొబైల్ పోయిందా' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్‌శాఖ మరో ముందడుగు వేసిందన్నారు. మొబైల్ పోయిన వెంటనే వేరే ఫోన్‌తో వాట్సాప్ నంబర్ 89787 77833కు హాయ్ అని మెసెజ్ పంపిస్తే తక్షణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఫిర్యాదు పత్రాన్ని పంపుతామని, దానిలో ఫిర్యాదుదారు వివరాలు, ఫోన్ నంబరు, పోగొట్టుకున్న మొబైల్ బిల్లు లేదా బాక్స్ ఫొటో ఐఎంఈఐ నంబర్ నమోదు చేసి అప్లోడ్ చేస్తే దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం వాటిని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఇంటి నుంచే పోలీసు సేవలు వినియోగించుకునేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో చీరాల డీఎస్పీ శ్రీకాంత్, చీరాల వన్‌టౌన్ సీఐ మల్లికార్జునరావు, అద్దంకి రూరల్ సీఐ రోశయ్య, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్‌నాయక్, ఐటీకోర్ టీం ఎస్ఐ భరత్ పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా ఓటర్లు 12,52,432



బాపట్ల: జిల్లా ఓటర్ల సంఖ్య 12,52,432కు చేరింది. ఎన్నికల కమిషన్ గురువారం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో పురుష ఓటర్లు 6,13,948 మంది ఉండగా, మహిళా ఓటర్లు 6,38,405 మంది ఉన్నారు. ఇతరులు 79మంది ఉన్నారు. పురుషులతో పోలిస్తే జిల్లాలో 24,457 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నియోజకవర్గాల వారీగా ఇలా..

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	థర్డ్ జెండర్	మొత్తం
బాపట్ల	89,512	93,024	8	1,82,544
వేమూరు	93,068	98,122	7	1,91,197
రేపల్లె	1,11,842	1,14,223	26	2,26,091
చీరాల	94,409	98,504	18	1,92,931
పర్చూరు	1,10,050	1,15,591	8	2,25,649
అద్దంకి	1,15,067	1,18,941	12	2,34,020

రెప్పపాటులో ప్రమాదం

- మూడు బైక్‌ల ఢీ.. ఇద్దరి దుర్మరణం
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

పొన్నూరు: రెప్పపాటులో జరిగిన రోడ్డు ప్రమాదం ఇద్దరిని బలిగొంది. మరో ఇద్దరిని క్షతగాత్రులను చేసింది. ఈ హృదయ విదారక ఘటన పొన్నూరు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కంకటపాలెంకు చెందిన నక్కల గోపి(30) బాపట్లకు బయలుదేరాడు. మార్గమధ్యలో చింతలపూడి శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో మాచవరం గ్రామానికి చెందిన శ్రీను తన ద్విచక్రవాహనాన్ని బంకులోకి తిప్పుతుండగా, మాచవరానికి చెందిన నక్కల సందీప్(19) అభిషేక్‌పాల్ వేగంగా బైక్‌పై వచ్చి ఢీకొన్నారు. ఇదే సమయంలో నక్కల గోపి బైక్ కూడా వచ్చి వీరి వాహనాలను ఢీకొట్టింది. రెప్పపాటులో జరిగిన ఈ ప్రమాదంలో గోపి, సందీప్ అక్కడికక్కడే మరణించారు. అభిషేక్‌పాల్, శ్రీను తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసున్న రూరల్ ఎస్ఐ భార్గవ్ ఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భార్గవ్ తెలిపారు.





మృతులు నక్కల గోపి, నక్కల సందీప్

గ్రూప్-1 పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు వెస్ట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరగనున్న గ్రూప్-1 పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షకు 12,242 మంది అభ్యర్థులు వస్తారని, వీరి కోసం 25 కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పరీక్ష ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి 12, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే అభ్యర్థులు చేరుకోవాలన్నారు. ఉదయం జరిగే పరీక్షకు 9-45, మధ్యాహ్నం పరీక్షకు 1-45 గంటల వరకు మాత్రమే గ్రేస్ పీరియడ్ ఉంటుందని వివరించారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోరని స్పష్టం చేశారు. ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించబోమని చెప్పారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఆధార్, ఫొటో ఐడీ కార్డు తీసుకురావాలని సూచించారు.

పటిష్ట భద్రత

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలు, పురుషులను తనిఖీ చేసేందుకు వేర్వేరుగా సిబ్బందిని నియమించాలని చెప్పారు. పరీక్ష సామగ్రి తరలింపులో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్ వసతులు కల్పించాలని ఆదేశించారు.

ఏపీపీఎస్సీ సూచనలు పాటించాలి

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీ మాట్లాడుతూ పరీక్షలు ఆఫ్‌లైన్‌లో జరుగుతున్నందున ఓఎంఆర్ షీట్లను భర్తీ చేసేటప్పుడు కమిషన్ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అభ్యర్థుల హాజరు, గైర్హాజరును అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి పూర్ణచంద్రరావు, జిల్లా అధికారులు, సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.1,300, గరిష్ట ధర రూ.1,900, మోడల్ ధర రూ.1,700 వరకు పలికింది.

2,125 మంది టీచర్లకు తప్పనిసరి బదిలీ

- లాంగ్ స్టాండింగ్‌లో 951 మందికి చాన్స్
- రేషనలైజేషన్‌లో మరో 1,174 మందికి అవకాశం
- బదిలీలకు మొత్తం ఖాళీలను 3,651గా తేల్చిన విద్యాశాఖ

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియకు విద్యాశాఖ సర్వంసిద్ధం చేసింది. లాంగ్ స్టాండింగ్, రేషనలైజేషన్‌తో తప్పనిసరిగా బదిలీ కావాల్సిన ఉపాధ్యాయుల జాబితాను సిద్ధం చేసింది. అధికారులు సీనియార్టీ, ప్రిఫరెన్షియల్ కేటగిరీల్లో పాయింట్లు, స్పౌజ్ కేటగిరీల వారీగా ఉపాధ్యాయుల నుంచి వచ్చిన అభ్యంతరాలను జిల్లాస్థాయిలో పరిష్కరించింది. సీనియార్టీ జాబితాలో తప్పులు, అభ్యంతరాల పరిష్కారం తరువాత తుది జాబితాను రూపొందించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన ప్రక్రియ మొత్తం గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచే జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ఒకే పాఠశాలలో ఐదేళ్ల పూర్తి చేసుకున్న హెచ్ఎంలతోపాటు ఎనిమిదేళ్లు పూర్తయిన ఉపాధ్యాయులకు లాంగ్ స్టాండింగ్ విభాగంలో బదిలీ తప్పనిసరి కానుంది. ఇలా వివిధ కేడర్ల వారీగా 951 మంది ఉపాధ్యాయులు స్థానచలనం పొందనున్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను సర్దుబాటు చేయడం ద్వారా మరో 1,174 మంది తప్పనిసరిగా వేర్వేరు పాఠశాలలకు వెళ్లనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దాఖలు చేసిన దరఖాస్తుల్లో స్క్రూటినీ అనంతరం 5,672 వినతులను విద్యాశాఖ అధికారులు ధ్రువీకరించారు. బదిలీలకు అనుగుణంగా పాఠశాలల్లో మొత్తం 3,651 ఖాళీలు ఉన్నట్లు లెక్క తేల్చారు.

న్యాయ వివాదాలు పరిష్కారం కాగానే..

ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఇప్పటికే బదిలీల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా, వివిధ కేటగిరీల్లో పాయింట్ల కేటాయింపుతోపాటు వివిధ కారణాలతో ఉపాధ్యాయులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఫలితంగా బదిలీ ప్రక్రియలో జాప్యం నెలకొంది. వివాదాలను పరిష్కరించి బదిలీ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఎప్పుడైనా గ్రీన్ సిగ్నల్ రావచ్చుననే ఆలోచనతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ సీనియార్టీ జాబితా, ఖాళీల వివరాలతో సంసిద్ధంగా ఉంది. న్యాయ వివాదాలు పరిష్కారం కాగానే ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో పాఠశాలల ఆప్షన్లు నమోదు చేసుకునే ప్రక్రియ మొదలు కానుంది.

దొంగల ముఠా అరెస్ట్

- రూ.1.43 లక్షల సొత్తు రికవరీ
- సీఐ, ఎస్‌ఐలను అభినందించిన డీఎస్పీ


మాట్లాడుతున్న బాపట్ల డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు

బాపట్లటౌన్: ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లను చాకచక్యంగా దొంగిలించే ఘరానా దొంగలను పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1.43,500 విలువ చేసే సొత్తు రికవరీ చేశారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని వివేకనందకాలనీకి చెందిన పమిడి ఆదినారాయణ, పమిడి వెంకటకృష్ణారావు, సంజయ్‌గాంధీ కాలనీకి చెందిన పేరం సాయిచంద్ర, చేగూడి జీవ అలియాస్ జీవన్‌బాబు, డ్రైవర్స్ కాలనీకి చెందిన షేక్ యాసిన్, మరో మైనర్ బాలుడు కలిసి టీమ్‌గా ఏర్పడి జల్సాల కోసం దొంగతనాలకు అలవాటు పడ్డారు. పట్టణంలోని వ్యవసాయ కళాశాల పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్‌లో, పట్టణంలోని పలు సచివాలయాలు, జగనన్న కాలనీలోని గృహాల్లో చొరబడి కంప్యూటర్లు, గ్యాస్‌సిలిండర్లు, స్టవ్‌లు, సామాన్లు దొంగిలించారన్నారు. నిందితుల వద్ద పలు కంపెనీలకు చెందిన సీపీయూలు 5, మానిటర్లు 4, ప్రింటర్ 1, కీబోర్డులు 5, మౌస్‌లు 5, గ్యాస్ సిలెండర్లు 4, గ్యాస్ స్టవ్ ఒకటి, నీళ్ల బిందె ఒకటి స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ పి.కృష్ణయ్య, ఎస్‌ఐలు రఫీ, సింగయ్య, కానిస్టేబుళ్లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో సీఐ చేతుల మీదుగా రివార్డును అందజేస్తామన్నారు.

పశు సంరక్షణకు చర్యలు చేపట్టాలి

జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి
డాక్టర్ ఎం.హనుమంతరావు


మాట్లాడుతున్న జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు

కోనేటిపురం(భట్టిప్రోలు): పశువుల పరిరక్షణకు పెంపకందారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని వాటి సంరక్షణకు కృషి చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. భట్టిప్రోలు మండలం కోనేటిపురం ఆర్బీకే ఆవరణలో గురువారం పశు విజ్ఞాన బడి, వైద్య శిబిరం నిర్వహించారు. రేపల్లె పశు సంవర్ధక శాఖ సహాయక సంచాలకులు డాక్టర్ నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రాయితీ పథకాలను అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాల ఉత్పత్తి పెంపొందించుకోవడానికి, పాలల్లో వెన్న శాతం పెంచుకోవడానికి రైతులకు సూచనలు చేశారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, వైస్ ఎంపీపీ మల్లోలు ఉషారాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), వైద్యులు పాల్గొన్నారు.

బైకును ఢీ కొట్టిన బస్సు


రవి మృతదేహం

అద్దంకి: ప్రైవేటు ట్రావెల్ బస్సు బైకును ఢీకొట్టడంతో ఓవ్యక్తి మృతిచెందాడు. ఈఘటన అద్దంకి–నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిలోని సంతమాగులూరు కొమ్మాలపాడు గ్రామంలో గురువారం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు మండలంలోని కొమ్మాలపాడు గ్రామానికి చెందిన గంధం రవి తన స్కూటీపై డివైడర్‌ను దాటుతున్నాడు. ఈక్రమంలో వేగంగా వస్తున్న ట్రావెల్ బస్సు స్కూటీని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలపాలైన రవి అక్కడికక్కడే మృతి చెందాడు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ ఆంధ్రా, SV యూనివర్సిటీ నుండి ఇంటర్ పాసైనవారు 3సం॥రాల BSc, BCom, BA డిగ్రీలనుపొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య కాలేజ్ 4/18, బ్రాడీపేట, గుంటూరు ✆9348446079

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt✆8008145899

■ Spot Admissions in to M.Com, MA English & MA Social Work, with No Late Fee 06/01, with Late Fee 10/01, PLNM Degree College ✆ 9177408565, Last Chance

TUTION

■ 10th, Inter పాస్ గ్యారంటీ లేదా ఫీజు వాపస్, CBSE / ICSE / STATE / ISC. Sree Jaya Tution Point. 7780444132, 7799202629

REAL ESTATE

■ 8-01-23 ఓపెనింగ్ ఆఫర్. సం॥ 20 వేలు కౌలు 10సం॥ & 100అ తారు రోడ్డు ఫేస్ 1064 గ॥ ప్రీ. ఎకరం, 1/2 ఎకరం ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. 8801803889

PLOT FOR SALE

■ నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు దగ్గరలో మెయిన్‌రోడ్‌కు అనుకొని ఉన్న ఏకైక DTCP అప్రూవ్డ్ లేఅవుట్ (LP No.29/2022/G) KK గ్రీన్‌సిటీ నందు ఓపెన్‌ప్లాట్స్ అతితక్కువ ధరలో అమ్మకానికి కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. కాల్: 7036661157

SERVICES

BUSINESS OFFER

■ Apes Group కంపెనీ ప్రొవైడ్ అన్ని రకములైన బిజినెస్ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను. మంచి జీతం కమిషన్. ✆ 9667730921

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనపురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999

HEALTH CARE

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడను. సంప్ర: 9603055647, 7995392747

WANTED

■ తేజ మీడియా నందు పనిచేయుటకు Good Lookingలేడీమేనేజర్,యాంకర్స్‌కావలెను.కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి ✆7382472349. e-mail:tejamedia.hr@gmail.com

■ పార్ట్ టైమ్ జాబ్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గల స్త్రీ/పురుషులు కావలెను. జీతం+కమీషన్ ✆8125901350

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ ఇంపోర్టెడ్ డ్రై ఫ్రూట్స్ & నట్స్ హోల్‌సేల్ & రిటైల్‌గా మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. మంచి జీతం+కమీషన్. 9392291908

■ Wanted Qualified & Experienced Teachers for Pre, Primary to High School Classes all Subjects Send your Resume by whatsup. 9391129999 / 8885399953. Interview & Demo. 9-01-23 from 9.30am to 5.00pm. Amaravathi School, Tadepalli

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు సత్తెనపల్లి, మంగళగిరి, గుంటూరు, దాసరిపాలెంలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 9866618811, 9866618877

■ ఆభరణ జ్యూయలర్స్ గుంటూరు నందు రికార్డ్ అసిస్టెంట్స్ ఎక్సెల్ షీట్ ఆపరేటర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, టాలీ ఆన్‌లైన్ డేటా వర్క్ కావలెను. వయస్సు25-30సం॥.6309184777,9491836162

■ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. ఫోన్ : 9908338379

■ గుంటూరు+ విజయవాడలోని ఇళ్ళలో &హాస్పిటల్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. మరియు ANM, GNM నర్సులు కావలెను. జీ:13000-18000. భోజనం,రూమ్‌ఫ్రీ✆8977720023, 9392442511

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:6301728311

■ ప్రముఖ సంస్థలో GNT & Chపేటలో పని చేయుటకు M/F కావలెను. Q:7th- డిగ్రీ (P/F) వ:18-30సం॥. జీతం: 12000-30000. ఫోన్: 8074888578, 9398093511, 9030863434

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ Wanted Collection Executives in Guntur, Palnadu, Bapatla Districts for Reputed NBFC & Banking Organisation. Cont: 9347953141, 8247479148

■ నెహ్రూనగర్ నందు గల మా సంస్థ శ్రీబాలాజీ హోంనీడ్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. Qual: 7th+, Sal 8000 +ఇన్సెంటివ్స్. 8179243779

■ మా సంస్థ నందు Delivery Executive గా వర్క్ చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆదాయం రోజుకు 1500+ ఆపైన 8886156326, 9542718381

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

HOUSE FOR SALE
Rs. 70,000 - 80,000
Rent Income Per Month
East Face
G+2, 4-Two Bed Room Portions
Extent: 68½+66½+64.09=199.09
LOCATION :
Arundelpet, 18/3, Guntur
Contact : 9848334488
• No Car Parking

■ Wanted Hindi, English & Social Teachers for V -X E.M. Salary Negotiable free Boarding, Lodging. Cont. Paparao High School, K.Uppala Padu, (Near Tangutur) Prakasam (Dt). ✆ 99490 96381, 85008 57944

■ మా తాడేపల్లి బ్రాంచ్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ (ఇంటర్), వర్కర్లు (టెన్త్) వెంటనే కావలెను. జాకీ షోరూమ్ ప్రక్కన, మణిపాల్ హాస్పిటల్ దగ్గర, తాడేపల్లి. ✆ 83670 33999

■ శ్రీగౌతమి విద్యా సంస్థలు - ప్రకాశం జిల్లా నందు పనిచేయుటకు అగ్రికల్చర్, అర్థమెటిక్, రీజనింగ్ సబ్జెక్టులు బోధించుటకు, అర్హత, అనుభవం గల ఫ్యాకల్టీ M/F కావలెను. సం॥ ✆ 98668 48371, 83339 05113/119.

■ ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్‌లలో కార్గో సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, లోడర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, జీతం: 21K to 30K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 5th to డిగ్రీ.9160675049.

■ శ్రీకృష్ణ హోమ్‌కేర్ (Govt. Reg.) Hyd లో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీలు/పు॥ కావలెను (ఏజెంట్లకు మంచి కమీషన్) జీ: 15,000- 25000/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 9000448989.

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు: 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422.

■ SR ఎంటర్‌ప్రైజెస్ వర్క్ ఫ్రం హోమ్ ఇంట్లో వుండి డేటా ఎంట్రీ మరియు ఓల్డ్ రికార్డ్స్ రాయుటకు యువతి /యువకులు కావలెను. సంప్ర॥ 9059131429.

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి: 9063268246.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్
రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రీడల్లో రాణిస్తే... అయ్యేది సెలబ్రిటీలే!

- గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి
- జిల్లాస్థాయి పాలిటెక్నిక్ విద్యార్థినుల క్రీడా పోటీలు ప్రారంభం


క్రీడాజ్యోతిని అందుకుని పోటీలను ప్రారంభిస్తున్న జేసీ రాజకుమారి, ప్రభాకరరావు


క్రీడా పోటీలకు తరలివచ్చిన పాలిటెక్నిక్ విద్యార్థినులు

గుంటూరు ఎడ్యుకేషన్: క్రీడల్లో రాణించడం ద్వారా జీవితంలో సెలబ్రెటీలుగా గౌరవం పొందవచ్చని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో గురువారం 25వ అంతర్ జిల్లా పాలిటెక్నిక్ విద్యార్థినుల క్రీడా, ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని, చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించడం ద్వారా జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లి మంచి గుర్తింపు పొందవచ్చన్నారు. క్రీడలను వృత్తిగా మలుచుకోవడం ద్వారా గుర్తింపును పొంది, సెలబ్రెటీలు కావచ్చునని, పలువురు క్రీడాకారులను గురించి వివరించారు. బెలూన్లు ఎగురవేసిన జేసీ రాజకుమారి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థినుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

15 క్రీడాంశాల్లో పోటీలు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 21 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి పాల్గొన్న 205 మంది విద్యార్థినులకు 15 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో గుంటూరులోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ జట్టు విజేతగా నిలువగా, బుడంపాడులోని సెయింట్ మేరీస్ ద్వితీయ స్థానంలో నిలిచింది. చదరంగంలో హిందూ పాలిటెక్నిక్ విద్యార్థిని సి.హెచ్ వైష్ణవి, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థిని ఎం.దీపిక ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో సాయి తిరుమల కళాశాల విద్యార్థిని ఎస్.దాక్షాయణి, సెయింట్ మేరీస్ విద్యార్థిని పి.తన్మయి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.ప్రభాకరరావు మాట్లాడుతూ క్రీడాపోటీల్లో భాగంగా శుక్రవారం అథ్లెటిక్ పోటీలు బీఆర్ స్టేడియంలో జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దామచర్ల శ్రీనివాసరావు, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ క్రీడాపోటీల విజేత ఎంబీటీఎస్

గుంటూరు వెస్ట్ (క్రీడలు): గుంటూరు జిల్లా లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2023 పోటీల విజేతగా ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గేమ్స్ ఓవరాల్ చాంపియన్‌గా, ఓవరాల్ అథ్లెటిక్ చాంపియన్‌గా నిలిచింది. గురువారం స్థానిక బీఆర్ స్టేడియంలో జరిగిన ముగింపు పోటీల్లో ఓవరాల్ స్పోర్ట్స్ చాంపియన్‌గా మాచర్లకు చెందిన న్యూటన్ కాలేజ్, ఓవరాల్ అథ్లెటిక్ చాంపియన్ వ్యక్తిగత విభాగంలో పొన్నూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడాకారుడు కె.నవీన్ నిలిచాడు. అనంతరం ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ వచ్చే నెలలో విజయవాడలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడాకారులు చక్కని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్.ప్రభాకరరావు, జె.వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకరరెడ్డి


పోలీస్ బందోబస్తు మ్యాప్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట రూరల్: మహాశివరాత్రి రోజున ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్ల జాతరకు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. కోటప్పకొండలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)తో కలిసి పర్యటించిన ఆయన తిరునాళ్ల భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. కొండకు వచ్చే రహదారులు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రభలు వచ్చే దారులను పరిశీలించారు. తిరునాళ్ల రోజు ట్రాఫిక్ సమస్య తలెత్తే ప్రాంతాలు, తీసుకోవల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి త్రికోటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తును ఏర్పాటు చేయాలని, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యపై దృష్టిసారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిలకలూరిపేట మేజర్ కేనాల్, రెడ్ల సత్రం, ప్రభలు నిలిపే ప్రాంతాలు, చిలకలూరిపేట రోడ్డు పార్కింగ్, వీఐపీల బస్టాండ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. ప్రభల రాకపోకల సమయాల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ తిరునాళ్ల రోజు పెద్ద ఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో ఏర్పాట్లు చేస్తామన్నారు. కొండకు వెళ్లే మార్గాల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా సంబంధిత అధికారులను రోడ్లు మరమ్మతులు, విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. దీని వలన ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సాధ్యమవుతుందన్నారు. భక్తులకు భద్రతాపరంగా ఎటువంటి సమస్య తలెత్తకుండా పోలీస్‌శాఖ తగిన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) రామచంద్రరాజు, డీఎస్పీ విజయ భాస్కర్, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, ఎస్బీ సీఐ ప్రభాకర్, నరసరావుపేట రూరల్ సీఐ భక్తవత్సలరెడ్డి, చిలకలూరిపేట రూరల్ సీఐ అచ్చయ్య, ఎస్‌ఐలు బాలనాగిరెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.బి.ఎస్.బి.జి పార్థసారథి

గుంటూరు లీగల్: ఈ నెల 7న జరిగే జూనియర్ సివిల్ జడ్జి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 15 నిమిషాల ముందే కేంద్రానికి చేరుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.బి.ఎస్.బి.జి పార్థసారథి సూచించారు. గురువారం పీడీజే ఛాంబర్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఆన్‌లైన్‌లో జరుగుతుందని తెలిపారు. 9.45 గంటలకు పరీక్షా కేంద్రం ప్రధాన ద్వారం మూసివేస్తారనీ, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరని తెలియజేశారు.

31 పోస్టులు.. మూడు పరీక్షా కేంద్రాలు

31 జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పీడీజే తెలిపారు. అయాన్ డిజిటల్ జోన్ చల్లావారిపాలెం, నల్లపాడు కేంద్రంలో 250 మంది, బాలాజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రంలో 291 మంది, యూనివర్శల్ కాలేజి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కేంద్రంలో 250 మంది మొత్తం 791 మంది ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు వివరించారు.

గుర్తింపు కార్డు తప్పనిసరి

అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అడ్వకేట్, ఓటర్, ప్రభుత్వ, ఆధార్, పాస్‌పోర్టు ఐడీలలో ఏదైనా ఒకటి ఒరిజినల్ ఉండాలని సూచించారు. హాల్ టికెట్‌లో ఫొటో లేకపోయినా, ఫొటో క్లారిటీ లేకపోయినా, మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలపై గెజిటెడ్ అధికారి చేత ధ్రువీకరణ చేయించి తీసుకురావాలని చెప్పారు. సెల్‌ఫోన్లు అనుమతించరనీ, హాల్ టికెట్‌లో పొందుపర్చిన సూచనలను అభ్యర్థులు కచ్చితంగా పాటించాలని అన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

పాత గుంటూరు: పోలిశెట్టి సోమసుందరం, నాగరత్నమ్మ చారిటీ ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు ట్రస్టీ పోలిశెట్టి శ్రీ హరిప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్, బీడీఎస్, వెటర్నరీ, ఫార్మ్ డీ, అన్ని పీజీ కోర్సులు, 75 శాతానికి పైగా, బీటెక్ 90 శాతం పైన, పాలిటెక్నిక్ 75 శాతం పైన, సీఏ 60 శాతం పైన ఉన్న విద్యార్థులు ఇందుకు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు మెసర్స్ పోలిశెట్టి హరిప్రసాదరావు, బెస్ట్ ప్రైస్ ఎదురు, మంగళగిరి రోడ్‌లో సంప్రదించాలని అన్నారు.

పౌరుషానికి ప్రతీక ఒంగోలు వృషభాలు

- చేపట్టిన ప్రతిపనీ విజయవంతానికి పౌరుషం అవసరం
- స్ఫూర్తిదాయక నేతల పేర్లతో ఎడ్ల పందేలు అభినందనీయం
- ఒంగోలు జాతి ఎడ్ల పందేల ప్రారంభ సభలో మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి


పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ మోదుగుల, పక్కన ఎమ్మెల్యే శివకుమార్


ఆరు పళ్ల విభాగంలో ఎడ్ల బండలాగు బలప్రదర్శన పోటీ

తెనాలి/కొల్లిపర: మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుదిబండి వెంకట రెడ్డి స్మారక జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండలాగుడు బలప్రదర్శన పోటీలు గురువారం మధ్యాహ్నం అట్టహాసంగా ఆరంభమయ్యాయి. నియోజకవర్గంలోని మండల కేంద్రం కొల్లిపర-తూములూరు గ్రామాల మధ్య ప్రత్యేక ప్రాంగణంలో తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ పోటీలను ఎమ్మెల్యే శివకుమార్‌తో కలసి మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి ప్రారంభించారు. ఒంగోలు జాతి ఎద్దులు పౌరుషానికి ప్రతీకలని, వాటిని ప్రేమగా పోషిస్తూ, తర్వాతి తరాలకు అందిస్తున్న పశుపోషకులు, రైతులను ప్రత్యేకంగా మోదుగుల అభినందించారు. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఎమ్మెల్యే శివకుమార్‌కు సూచించారు. తొలుత డ్వాక్రా మహిళలు కూరగాయలతో 'శివన్నకు స్వాగతం' అంటూ రూపొందించిన రుతుచక్రాన్ని తిలకించారు. ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ, ఉద్యానశాఖల సహకారంతో సేంద్రియ పద్ధతిలో పండించిన ఉత్పత్తులతో చేసిన ఆహార పదార్థాల స్టాల్స్‌ను సందర్శించారు. తదుపరి ఇరువురు నేతలు ఎడ్ల పందేలను ప్రారంభించారు. తొలి రోజున ఆరుపళ్ల కేటగిరీలో ఎడ్ల బండలాగుడు ప్రదర్శన పోటీలను నిర్వహించారు. కొల్లిపర ప్రాంత నేతలు ఈమని హరికోటిరెడ్డి, చంచల రామిరెడ్డి, అల్లం బాపిరెడ్డి, అవుతు హర్షవర్ధన్ రెడ్డి, దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామ కృష్ణారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు ఆరిగ చంద్రా రెడ్డి, అవుతు నగేష్ రెడ్డి, అవుతు కృష్ణా రెడ్డి, నెర్ల కుటుంబ రెడ్డి, భీమవరపు శివ కోటి రెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వర రెడ్డి, ఈద హర్షవర్ధన్ రెడ్డి, బుద్ధిగం శ్రీనివాస రెడ్డి, భీమవరపు సంజీవ రెడ్డి, జొన్నల శివా రెడ్డి, పిల్లి గంగాధర్, తెనాలి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాస రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రుణాలను ఉపాధికి ఉపయోగించాలి

డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్
బి.అర్జునరావు


రుణపత్రాలను అందిస్తున్న డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జునరావు

బాపట్లఅర్బన్: రుణాలను ఉపాధికి ఉపయోగించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.అర్జునరావు పేర్కొన్నారు. డీఆర్‌డీఏ బాపట్ల కార్యాలయంలో గ్రామ, మండల సమాఖ్య సమావేశాలు గురువారం నిర్వహించారు. సమావేశంలో పీడీ బి.అర్జునరావు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత నెల సీఐఎఫ్ రికవరీ 42శాతం, వి.ఆర్.ఎఫ్ 41శాతం ఉందని తెలిపారు. వీటి రికవరీలు మరింత పెంచాలని సూచించారు. పీఎంఎఫ్‌ఎంఇ, పీఎంఈజీపీ, బడుగు వికాసం స్కీమ్‌ల గురించి తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో 25 మండల సమాఖ్య అధ్యక్షులు యు.సుబ్బారావు, డీపీఎం ఏ.లక్ష్మణాచారి, డీపీఎం ఆర్. చిన్నయ్య, మోహన్‌రావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

11 నుంచి జాతీయ స్థాయి బండలాగు ఎడ్ల బల ప్రదర్శన

పర్చూరు: అన్నంబొట్లవారిపాలెం గ్రామంలో ఈనెల 11వ తేదీ నుంచి గొట్టిపాటి హనుమంతరావు మెమోరియల్ 35వ జాతీయ స్థాయి బండలాగుడు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు గోరంట్ల భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11న జూనియర్స్ వి భాగంలో పోలురాధ, 12న సీనియర్స్ వి భాగంలో పోలురాధ, 13న పాలపళ్ల విభాగంలో, 14న రెండు పళ్ల విభాగంలో, 15న నాలుగు పళ్ల విభాగంలో, 16న ఆరు పళ్ల విభాగంలో, 17న సేద్యపు విభాగంలో, 18 న సబ్‌జూనియర్స్ విభాగంలో, 19న పెద్దసైజు విభాగంలో పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 14న పాల పళ్ల విభాగం, రెండు నుంచి నాలుగు పళ్ల విభాగం, ఆరు నుంచి ఎనిమిది పళ్ల వి భాగంలో అందాల పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వివరాలకు 96420 56695, 99631 90190 నంబర్లలో సంప్రదించగలరు.

12 నుంచి ఒంగోలు గిత్తల బల ప్రదర్శన

అన్నంబొట్లవారిపాలెంలో ఈనెల 12 నుంచి గోరంట్ల రత్తయ్య చౌదరి క్రీడా ప్రాంగణంలో 35వ జాతీయస్థాయి బండలాగుడు ఎడ్ల బల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

లండన్ వరల్డ్ రికార్డ్స్ సాధనలో సత్తా చాటిన చిన్నారులు


లండన్ వరల్డ్ రికార్డ్స్ సాధనలో సత్తా చాటిన చిన్నారులతో ఏజీఎం అంజయ్య, నర్మద, పుష్ప

- గణితంలో ఏకధాటిగా 100 టేబుల్స్ అప్పజెప్పిన విద్యార్థులు
- 46 నిమిషాల్లోనే పూర్తి చేసిన చిన్నారి అజహర్

గుంటూరుఎడ్యుకేషన్: గణితంలో ఏకధాటిగా ఒకటి నుంచి 100వ టేబుల్ వరకు అప్పజెప్పడం ద్వారా ఒకటి, రెండు తరగతులు చదువుతున్న విద్యార్థులు లండన్ వరల్డ్ రికార్డ్స్ కోసం సత్తా చాటారు. గుంటూరు నవభారత్‌నగర్‌లోని శ్రీచైతన్య సీబీఎస్‌ఈ ఇంటర్నేషనల్ స్కూల్ వైట్ హౌస్ క్యాంపస్‌లో గురువారం మాథమాటికల్ టేబుల్స్ లండన్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఒకటవ, రెండో తరగతి చదువుతున్న 17 మంది చిన్నారులు 100 నిమిషాల్లో ఒకటి నుంచి 100 వరకు టేబుల్స్ ఏకధాటిగా అప్పజెప్పడం ద్వారా అసమాన ప్రతిభ కనబర్చారు. ఇందులో భాగంగా 2వ తరగతి విద్యార్థి అజహర్ 46 నిమిషాల్లోనే దీనిని పూర్తి చేసి అబ్బురపరిచాడు. శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం డాక్టర్ ఎస్. అంజయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లోని శ్రీచైతన్య సీబీఎస్‌ఈ పాఠశాలల నుంచి 2,800 మంది విద్యార్థులతో ఒకేసారి, ఒకే సమయంలో లండన్ వరల్డ్ రికార్డ్స్ కోసం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గుంటూరులోని సీబీఎస్‌ఈ క్యాంపస్‌లో 17 మంది చిన్నారులు పాల్గొని అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారని చెప్పారు. విద్యార్థుల్లో గణితంపై పట్టు, మేధస్సును అభివృద్ధి పర్చేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. అద్భుత ప్రతిభ చూపిన చిన్నారి అజహర్‌తోపాటు మిగిలిన విద్యార్థులను ఏజీఎం అంజయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.నర్మద, ప్రైమరీ ఇన్‌చార్జ్ పుష్ప, ఉపాధ్యాయ బృందం అభినందించింది.